చలువ పందిరి

శ్రీమతి హనుమంతు విజయలక్ష్మి

ప్రతి ఒక్కరికీ జీవితంలో పెళ్లి ఒక ముఖ్య సమస్య.

పెళ్లి కావాల్సిన ప్రతివారికీ పెళ్లి గురించి, జీవితంలో తమకు కాబోయే భాగస్వామి గురించి కొన్ని నిర్దిష్ట భావాలుండటం సహజం. అది సమంజసం కూడాను.

పెళ్లి అనేది ఒక నాటితో ముగిసిపోయే ముచ్చట కాదు. నిండు జీవితానికి సంబంధించిన విషయం. కాబట్టి జీవిత భాగస్వామిని తమతమ అభిరుచులకు తగిన వ్యక్తిని ఎన్నుకోవటానికి ప్రయత్నించటంలో తప్పులేదు. అది తప్పనిసరి కూడాను.

మగవారి విషయంలో యిది కొంత వరకు సాధ్యపడుతుంది. కాని ఆడపిల్లల విషయంలో అది పూర్తిగా సాధ్యం కాకుండా వుంది. ముఖ్యంగా నాలాంటి మధ్యతరగతి కుటుంబాల్లో పుట్టిన వారికి.

నాకు భర్త కాబోయే వ్యక్తి అందంగా వుండాలి, మంచివాడై వుండాలి. ఆస్తిపాస్తుల మాట ఎలా వున్నా నన్ను అదరణతో, ప్రేమతో చూసుకోవాలి—అని ఏ ఆడపిల్ల మాత్రం కోరుకోదు?

నా మట్టుకు నేను పెళ్లిని గురించిన ఆలోచన వచ్చినప్పుడల్లా యిలాగే అనుకొంటుండేదాన్ని. కాని, అది ఆచరణలో సాధ్యమయ్యే పని కాదని నాకు తెలుసు. అందుకు కారణాలు కూడా అందరికీ తెలిసినవే.

నా స్నేహితురాళ్ళలో చాలామందికి యింకా పెళ్లి కాలేదు. కొంతమందికి పెళ్లి చూపులు జరిగినయ్. పెళ్లి జరిగిన ఒకసారి ఒక వ్యక్తి తోనే అయినా, పెళ్లి చూపులు మాత్రం ఒక్కొక్క దానికి పాలుగేసి, ఇదేనా సారలు జరిగినయ్. కొంతమందికి పెళ్లిళ్లు జరిగినా అవి వాళ్ల యిష్టానిష్టాల కనుగుణంగా జరగలేదు. పెళ్లి కొడుకు యిష్టం, అతని పెద్ద వాళ్ల దయాదాక్షిణ్యాల మీదనే జరిగినయ్.

రాజీ తన పెళ్లికి ముందు ఎన్నెన్నో బంగారు కలలు కంది. తను ఎలాంటి వాణ్ణి భర్తగా చేసుకొనేది కళ్లకు కట్టినట్టు వదేపదే వర్ణించి చెప్పేది. మామూలు చాలెంజి చేసేది. చివరికి వాళ్ల నాన్నగారు బదులేట కట్నం పోసి కొనితెచ్చిన ఒక విరుద్యోగికి భార్యగా వెళ్లిపోయింది. పదిపైసలు పెట్టి పువ్వులు కూడా తెచ్చి పెట్టలేని ఒక దవుర్భాగ్యుడికి భార్యగా వున్నాను— అని ఏడుస్తూ వుత్తరాలు రాస్తుండేవుడు.

మాటకు ముందు 'వరకట్న పిశాచం' గురించి గొంతు చించుకొని ఉపన్యాసం దంచే అమా మాత్రం ఏం చేసింది? ఎన్నో పెళ్లి చూపులు జరిగిన తర్వాత తలిదండ్రులు పాటు తనూ విసిగి, యిక తనకు పెళ్లికాదేమో అని జడిసి, ఒక రెండో నమ్మంధం వాళ్ల చేసుకుంది. అతనికి అంతకు ముందు పిల్లాడటా! పైగా రెండు వేల కట్నం!!

పాపం, సుధ పెళ్లి మరీ దారుణంగా జరిగిపోయింది. దాని పెళ్లి చూపుల తతంగం చూసిం తర్వాతనే నాకు మరీ నమ్మకం పోయి, రోత కలిగింది ఈ మగజాతి మీద.

నల్లగా పొడవుగా జిడ్డు కారుతున్న మొహంతో, క్రాకుకు పనికిరాని జుట్టుతో వున్న ఆ మెల్లకన్ను ముదురు. పెళ్లి కొడుకు తనో రాజకుమారుణ్ణనట్టు పోజు పెట్టాడు. అతనికి తోడు వచ్చిన వాళ్లంతా వందిమాగధులు!

అందంగా, కుందనపు బొమ్మలా వున్న సుధని మెల్లకన్ను ఎగరేస్తూ, కాకిలా మొహం సక్కానికి తిప్పి అదేపనిగా చూశాడు.

సిగ్గుపడి, ఒక్క సారి నిమిషం కూడా అతని శరీర సౌందర్యాన్ని చూడలేక పోయింది సుధ.

"పేరేంటి?" అన్నాడు భోరాజకుమారుణ్ణిని మురిసిపోతున్న మెల్లకన్ను పెళ్లి కొడుకు. గారవట్టిన పళ్ళు, పంటికీ పంటికీ మధ్య యింతంత ఖాళీ—అసహ్యంగా వుందతని నోరు.

వస్తుతహా సుధ తెలివైనదే. కాని మెతక. బలిష్టంగా గడుసుతనం లేదు.

"సుధారాణి" అనేసింది తల యింకా కిందకి దింపేసి.

"ఏం చదువుకున్నావ్?" మళ్లీ గారపళ్ళు వెకిలిగా నవ్వినయ్.

నాకు ఒళ్ళు మండింది. అసలతన్ని చూడగానే నా కసహ్యం పుట్టింది. సుధ స్థానంలో నేనుంటే ఏం సమాధానం చెబుదును—అని అనుకొంటుండగానే—

"ఎస్సెల్సీ" అనేసింది సైకి చూడకుండానే సుధ.

"పాసా? ఫెయిలా?" మళ్లీ అదే వెకిలినవ్వు.

నాకు చిరెత్తు కొచ్చింది.

"ఒకసారి ఫెయిలు. తర్వాత పాసు" అన్నాను కొంచెం వ్యంగ్యంగా.

పెళ్లి కొడుకు దుస్టనట్టు నా మీదకు మళ్లింది. పెళ్లి గిలించబోయాడు. నేను సీరియస్‌గా కనిపించేటప్పటికి కాస్త సర్దుకున్నాడు.

సుధ వాళ్ల అమ్మ కంగారు పడి, మందలింపుగా నా వంక చూసింది.

బొను నోరు కదిపినప్పుడల్లా నాకు ఒళ్ళు కంపరమెత్తుతున్నా, బావుండదని నేను కలగచేసుకోలేదు తర్వాత.

"సినిమాలు ఎక్కువగా చూస్తే అలవాటుందా?"

"పేరు, ఎయిసు, చదువూ తెలుసుకుంటే చాలా? నే నెలాంటిదాన్నో, నా మాటతీరెలా వుంటుందో, నా మనస్తత్వం ఎలాంటిదో తెలుసుకోవాలని మీ కనిపించలేదా?"

"మనుషులమీద నా కింకా నమ్మకం వుంది. సంప్రదాయసిద్ధమైన ఒక కుటుంబంలో పుట్టి పెరిగి చదువూ, సంస్కారం గల ఒక ఆడపిల్లని అంత చులకనగా అంచనా కట్టలేకపోయా నన్నమ్ము."

"మరి అలాంటప్పుడు పెళ్లి చూపులంటూ పనికట్టుకు యింతదూరం రావడం దేనికి? మధ్యవర్తులు నా ఫోటోగూడా చూపించివుంటారుకదా మీకు?"

మళ్లీ చిన్నగా నవ్వులా కొగిలిలోకి తీసుకున్నారు నన్ను. "నన్ను నువ్వు చూడాలికదా మరి" అన్నారు చిన్నగా నా చెవిలో. మళ్లీ నేను నోరు తెరవకుండా నా చెవులున్ను తల పెదవుల్తో కొక్కి పట్టుకున్నారు.

చూపుల్లో నైరాశ్యం, మాటల్లో నిర్బంధం, ప్రవర్తనలో ఉదాత్తత, కొగిలిలో వెచ్చదనం, పెదవుల్లో ... నేను నిలువునా కరిగిపోయి వారిలో ఐక్యమైపోవటానికి ప్రయత్నించాను. ఆ సమయంలో నేనొక ప్రత్యేకమైన వ్యక్తివన్న భావమే నాకు లేకపోయింది. అప్పుడు నేను పొందిన మధురానుభూతి లో నా జీవితమే సాఫల్యమైందని భావించాన్నేను.

ఆడపిల్లలు, వివాహ సమస్య, వరకట్నం అన్యాయం, పురుషులు, రాక్షసత్వం ... వగైరా భావాలకు నాలో తావులే దివ్వడు. మంచి మనసు వేసినలలవ సందిరి నీడన నేదీర్చుకుంటున్న బాటసారిలా మరో ఆలోచన చెయ్యలేక పోయాను.

అతను తన వివాహం సందర్భంలో కొంత కొత్తదనం చూపిస్తాడు నేమోనంత అనుకొన్నే వాళ్ళం. తనూ అదేనోట పదే పదే చెప్పుకొడేవాడు. కాని, చివరికి చాలామంది చేసినపనే తనూ చేశాడు. అతిదుర్మార్గపు బలవంతపెట్టారని వంకచెప్పి వాళ్ళ చూపించిన అమ్మాయిని నేనుకోరా కానికి అంగీకరించాడు. నాలుగువేల కట్నం, లాంచనాలు మామూలే. పైగా ఇంకా ఉద్యోగం చూపించే బాధ్యత మావాళ్లదే వహించాలట పెళ్లిచూపుల్లోనే మాట్లాడుకున్నారట! పెళ్లికి స్నేహితుల్నెవర్నీ పిలవలేదు. పెళ్లయింతర్వాత మా యింటివేపే రావడం మానేశాడు.

ఇలావుంది ఈనాటి యువతరంలోని అభివృద్ధి.

ఆలోచిస్తున్నకొద్దీ యువకులన్నా, పెళ్లి అన్నా ఒకరకం ఉదాసీనభావం పెరిగసాగింది నాలో. పెళ్లి చేసుకోకూడదని నే ననుకోలేదుగానీ, నేనుకోవాలన్న కుతూహలం కంగారు మాత్రం నాకు లేవు.

మావాళ్ళు మాత్రం నా పెళ్లి గురించి తీవ్రంగా ప్రయత్నించ సాగారు.

ఎదిగిన ఆడపిల్ల యింట్లోవుందంటే ఈ రోజుల్లో ఏ తలిదండ్రులైనా యిలాగే కంగారు పడుతుంటారుకద!

ఒకరోజు — నన్ను చూసుకోవటానికి ఎవరో వస్తున్నట్టు చెప్పారు.

ఇంట్లో అకస్మాత్తుగా ఏడాపడి పడిపోతున్నారు. నేనుమాత్రం ధీమాగా వున్నాను. ఇదే మొదటిసారి అయినా, ధైర్యంగా వుండటానికి ప్రయత్నించాను.

సుధ పెండ్లిచూపుల్లో జరిగిన తతంగమంతా గుర్తొచ్చింది. అందవికారంగావున్న పెళ్లికొడుకు అందంగావున్న సుధని అర్థరహితంగా, అడ్డదిడ్డంగా ప్రశ్నించడం, నేరం చేసినదానిలా సుధ తలవంచుకోవడం, పెళ్లికొడుకు తరవువారు రాజబంధువుల్లాగ పోజు కొట్టడం, ఆడపిల్ల తరవువారు నేరస్తుల్లా చేతుల: కట్టుకుని నిలబడటం ... అంతా నా హృదయాన్ని రేడెక్కించి, వాళ్ళ సంచలవాన్ని కలిగించింది.

నా కన్యాయం అనిపించిన ప్రతిదాన్నీ ప్రతిఘటించడం నాకు చిన్నప్పట్నుంచీ అలవాటు. అందుకే అందరూ నన్ను గడుసు పిల్ల అంటారు.

పెళ్లి అనేది రెండు నిండు జీవితాలకి సంబంధించిన విషయం. ఇందులో ఆడ, మగ, అనే భేదభావం, పక్షపాతం, వుండకూడదు. ఎవరి జీవితం వారికే విలువైనది. కాబట్టి పెళ్లిలో యిద్దరికీ సమానహక్కులూ, బాధ్యతలూ, వుండాలి. తన జీవితభాగస్వామిని ఎన్నుకోవాలికి మగవాడి కెంత స్వాతంత్ర్యముంటుందో, ఆడదానికీ అంతే స్వాతంత్ర్యం వుండాలి. ఇదీ నా భావం.

నన్ను చూసుకోవటానికి వచ్చేవారు ఆడపిల్లని కదా అని నన్ను కించపరిచే విధంగా ప్రవర్తిస్తే తగిన బుద్ధిచెప్పి, కళ్లు తెరిపించాలని నిశ్చయించుకున్నాను.

అనుకున్న వేళకి వాళ్ళు వచ్చారు.

మరీ చాదస్తానికి పోకుండా సాధారణంగా అలంకరించి వాళ్ళు కూచున్న గదిలోకి ప్రవేశపెట్టారు నన్ను.

ఎంత గడుసుదాన్నైనా ఆ సమయంలో జీవితంలో మొదటిసారిగా స్టేజి ఎక్కిన నటులిలా ఫీలయ్యాను.

వాళ్ళు ఎంతోమంది లేరు. పెళ్లికొడుకుతో కలిపి మొత్తం నలుగురు. ఒక పెద్ద మనిషి, ఒకే వయసులోవున్న ముగ్గురు యువకులు. అందులో ఫలానా అతను పెళ్లికొడుకు అని ఎవరో చెప్పేంతవరకు నాకు తెలియలేదు. ఆడవా ళ్లెవ్వరూ రాలేదు.

సాధారణంగా ఈనాడు జరుగుతున్న పెళ్లి చూపుల్లో పెళ్లికొడుకు ఫలానా అని ఎవ్వరూ చెప్పనక్కర్లేదు. పాతికమంది యువకులమధ్య కూర్చున్నా పెళ్లికొడుకు మొహం కొట్టవచ్చినట్లు కనిపిస్తుంది. అందు కాకారణం అతని వేషభాషల్లోని ప్రత్యేకత, ముఖభంగిమల్లో కనిపించే ఆసహజత.

కానీ, ఆయన చాలా సాధారణంగా వున్నారు. తెల్లని పాయింటో తెల్లని షరు 'ఇన్' చేసుకున్నారు. కాళ్లకు బూట్లు లేవు. క్రీంకలర్ షూస్ వున్నాయ్. ఎడమచేతికి రిస్టువాచీ వుంది. ఉంగరాల జుత్తు కాదు. పొందికగా దువ్వుకున్న క్రాపు వుంది. గడ్డంతోపాటు మీసం కూడా నున్నగా గీసేసుకున్నారు.

విశేష మేమిటంటే, ఆయనతోపాటు మిగిలిన ముగ్గురు వేసుకున్నది కూడా వైట్ డ్రస్సే.

ప్రసన్నభావం కొట్టవచ్చినట్లు కనిపించింది ఆయన ముఖంలో.

వెకిలి నవ్వూ, అసహజ ప్రవర్తనా లేవు. హృదయాన్ని ఆకట్టుకోగల చిరునవ్వూ, మనసును శాసించగల నికిత దృష్టి —

ఒక్కసారి సూటిగాచూసి, దృష్టి మరల్చుకొని, నేను తనని చూట్టానికి అవకాశం యిచ్చారాయన.

నే నాయన్ని చూసింది నిమిషమో, నిమేషమోతెలీదుగానీ, ఎంచేతనో ఆయన్ని చెడుగా అంచనా కట లేక పోయాను.

నన్నాయన చూసింతి చాలా తక్కువే. నేను చాలాసేపు ఆయన్ని పరిశీలనగా చూశాను.

మొదట్లో ఆయన్ని గురించి చెడుగా అనుకోకపోవడం నిజమే. సెకన్లు, నిమిషాలు గంభీరంగా గడిచిపోతున్నయ్.

మరో రెండుసార్లు నావంక చూశారాయన.

కొందరు చెడ్డవాళ్ళు పైకి మంచివారులాగానే కనిపిస్తారు. కొంతమంది మంచి చెడ్డల్ని లెక్కకట్టేటప్పుడు మన అంచనా తప్పు అవుతూ వుంటుం దప్పుడప్పుడు. ఇంతవరకు ఆయన్ని నామమాత్రంగా కొద్ది సేపు చూట్టం తప్ప ఏమీ జరుగలేదు. కనీసం ఆయన మా పైనా విసలేదు. కాబట్టి ఒక అపరిచితవ్యక్తి మంచిచెడ్డల్ని నిర్ణయించటంలో అంత తొందరపాటు మంచిదికా దని పించింది.

మావాళ్ళు నెమ్మదిగా ఆయన్ని గురించిన వివరాలు తెలుసుకోవటం ప్రారంభించారు... వూరు, పేరు, చదువు, ఉద్యోగం, కుటుంబ వ్యవహారాలు వగైరా. అందులో నా క్కావాల్సినవి, తెలుసుకోవాలని నేను కుతూహలపడినవి మూడు. ఒకటి ఆయన చదువు. రెండు ఉద్యోగం, మూడు పేరు. ఈమూడు నాకు తృప్తికరంగానే వున్నాయ్. మావాళ్ళంతా ఏవేవో వివరాల అడుగుతూనే వున్నారు. వాళ్ళు చెప్తూనే ఉన్నారు.

ఆయనగానీ, ఆయన తరఫువాళ్ళుగానీ, మనమ్మల్ని గురించిన వివరం లేమీ అడగటం లేదు.

అయిన వెంటనచ్చినా పెద్దమనిషి మాత్రం మాకు సంబంధించిన విషయా లేవో మాట్లాడసాగాడు. మావేపు వున్న మరో పెద్ద మనిషితో.

నా జాగ్రత్తలో నే నున్నాను.

సుధ పెళ్లిచూపుల్లో విన్న ప్రశ్నలన్నీ నా తలలో గింగురు మంటూనే వున్నయ్. ప్రతి ప్రశ్నకీ నా దృష్టిలో తగిన సమాధానం తయారుచేసి వుంచుకున్నాను. నా పెళ్లిచూపుల్లో పెళ్లికొడుకుగాని, ఆతని తరవువారుగాని ఏ స్థాయిలో ప్రశ్నలు అడిగి పట్టి తే, సుదలా తలవంచుకు కూచోకుండా టక్కున సమాధానం చెప్పెయ్యాలని నా ఉద్దేశ్యం. అందువల్ల పెళ్ళిచూపులు చెడితే చెడనీచ్చు. మావాళ్లంతా చివాట్లు పెట్టవచ్చు. మగవారి తరవువాళ్లకి తగిన బుద్ధి చెప్పాలన్న నా నిర్ణయం మాత్రం మారదు.

అందుకే ఒకసారి ఆ ప్రశ్నలు, వాటికి నేను సిద్ధంచేసుకున్న సమాధానాలు గుర్తు చేసుకోసాగాను. ఒకటి రెండు మూడు ... పదే పదే జ్ఞాపకం చేసుకుంటున్నా —

ఎన్నెన్నివరూ ఏమీ అడగలేదు.

ఒకసారి అనుమానంగా తలెత్తి చూశాను ఆయన నావంకే చూస్తున్నారు.

ఆదే చిరునవ్వు.

అంతే. నన్ను లోపలకు పంపించేశారు. నేను పాతాళరాతినై పోయాను.

మొదట్లోనే టిఫిన్లూ, కాఫీలు, అయిపోవటం వల్ల, తర్వాత ఉత్తరం రాస్తామని చెప్పి వాళ్ళు వెళ్లిపోయారు.

మావాళ్ళంతా నిరుత్సాహ పడిపోయారు.

వాళ్ళ ప్రవర్తనల్నిబట్టి ఈ సంబంధం జరిగేది కాదు అని ఒక నిర్ణయానికి వచ్చేశారు మా వాళ్ళు.

నాకు చాలా బాధ అనిపించింది. ఈ సమ్మంధం కుదరటం లేదని కాదు. వాళ్ళు కనీసం నా పేరూ, చదువూ అయినా అడగలేదని ... నన్ను మాట్లాడించలేదు. ప్రశ్నలు వెయ్యలేదు. అదేమిగా తమకంతో చూడలేదు. ఏదో తమకు పట్టనట్టుగా యిదంతా తమకోసం కా దన్నట్టుగా ఆయనా, ఆయన తరవువారూ ముక్తసరిగా ప్రవర్తించారు.

ఆయన ప్రవర్తనలో అనుచితమైన దేదీ లేకపోయినా, వాతో మాట్లాడకపోవటంవల్ల నన్ను గురించిన వివరాలు తెలుసుకోవానికి వుత్సాహం చూపించకపోవడంవల్లా నన్ను నిర్లక్ష్యం చేశారన్న భావం నా కేర్పడింది. అందుకనే బాధ కలిగింది.

అతి ముఖ్యమైన ప్రశ్నలన్నీ బట్టీపట్టిన వాటిల్లో ఒక్కటికూడా పరీక్షలో రాకపోతే విద్యార్థికి ఎంత నిరుత్సాహం కలుగుతుందో అంతకంటే ఎక్కువే నిరుత్సాహం కలిగిందా నాకు.

మావా భృనుకున్న మాటల్నిబట్టి నే నర్థం చేసుకున్న దేమిటంటే — మాయింటి స్థితిగతులు గమనించి ఎక్కువ కట్నం ముట్టదన్న భావంతో కట్నాలు కానుకల విషయం అసలు కదపకుండానే వచ్చిన దారినే చక్కా పోయారు వాళ్ళు. కాకపోతే, ఆడపిల్లవాళ్లిచ్చే కట్నాలు, కానుకలు తెలుసుకున్నతర్వాత కదా వాళ్ళు ఏ విషయమూ తెలియపర్చవలసింది! అదేమీ లేకుండా చేతులు తిప్పుకుంటూ వచ్చి, మాట్లాడకుండా వెళ్లిపోతే, యింకా తర్వాత రాసే దేముంటుంది? మీరు వేరే సమ్మంధం చూసుకోవచ్చు అని తప్ప.

నన్నేమీ ప్రశ్న లడక్కపోవడంవల్ల నన్ను నిర్లక్ష్యం చేశారన్న భావం నాకు బాధ కలిగించినా, ఆయన ప్రవర్తనబట్టి యిదమిద్ధంగా ఎటూ తేల్చుకోలేకపోయా న్నేను.

కొంచెం బాధగావున్నా, మొదటి ప్రయత్నమే కాబట్టి అంతగా పట్టించుకో లేదు. మావాళ్ళు. మొత్తంమీద ఈ సమ్మంధం యిక పోయినట్లే అన్న భావం అందరిలోనూ ఏర్పడింది. ఆ విషయం అంతటితో ముగిసిపోయినట్లే అనుకున్నాం. వెంటనే మర్చిపోయాం కూడా.

వారం రోజుల తర్వాత అక్కణ్ణుంచి ఉత్తరం వచ్చింది. మేం వూహించిందే అందులో వుంటుం దనుకున్నాం మొదట్లో. కాని, చదివిన తర్వాత అందరి ముఖాల్లోనూ ఆశ్చర్యం తాండవ మాడింది.

'మా అమ్మాయిని పెళ్లి చేసుకోవానికి మా కెలాంటి అభ్యంతరం లేదు. మీకూ, మీ అమ్మాయికి కూడా ఈ పెళ్లికి అభ్యంతరం లేకపోతే ట్లైతే వెంటనే తెలియజెయ్యండి. ముహూర్తం పెట్టడంకోసమన్నట్టు.

ఈ ఉత్తరం ఆయన తరవు పెద్దవాళ్లెవ్వరూ రాయలేదు. ఆయన రాశారు స్వయంగా మా నాన్నగారికి.

నేను చదివాను ఆ ఉత్తరం. ఉత్తరం రాయటంలో కూడా గంభీరత స్పష్టంగా కనిపిస్తోంది!

ఈ వార్తవిని మావా భృంతా ఎగిరి గంతేశారు.

నన్నడిగారు — "నీ కేమన్నా అభ్యంతరమా?" అని.

నాకేమీ అభ్యంతరాలు కనిపించలేదు.

"సరే" అన్నాను.

అయితే, కట్నాలు, కానుకల్ని గురించిన సమస్య పట్టుకుంది మావాళ్లకి. ఆ విషయం వాళ్ళు కదపలేదు. మనం కూడా మాట్లాడకుండా వూరుకున్నాం. చివరికి ఏమవుతుందో అనుకున్నారు.

ముహూర్తం పెట్టుకునే సమయంలో అదీ తేలిపోయింది.

ఆయనకి కట్నం తీసుకోవటం యిష్టం లేదట!

నేను చాలా సంతోషించాను.

క్లుప్తంగా మా వివాహం జరిగిపోయింది.

అనవసరమైన ఆట్టహాసాలుచేసి డబ్బు తగలెయ్యటం తన కిష్టంలేదని ఆయన ముందే అన్నారట.

కుతూహలం పట్టలేక మొదటిరాత్రే వారిని అడిగేశాను — "పెళ్లిచూపులనాడు మీరేమీ ప్రశ్న లడగలేదే నన్ను?" అని.

వా రన్నారు చిన్నగా నవ్వుతూ —"నీ గురించి కొత్తగా నిన్నడిగి తెలుసుకోవాల్సిన విషయా లేం కనిపించలేదు నాకు. నీ పేరు, వయస్సు, చదువూ వగైరాలు మధ్యవర్తుల ద్వారా ముందే వినివున్నాను"

చంద్రుని రహస్యం

(5వ పేజీ తరువాయి)

స్తున్నది. డాక్టర్ ఆర్.జి.అలెన్‌బై భూతగానే మనకు సాక్ష్యాలనిస్తుంది. అంతలో ఆ పరమ పవిత్రత శిథిలమై కనుమరుగవుతుందని వ్యక్తపరిచారు. ఆదేపిని మనకు కర్మయోగి జస్టిస్ శ్రీ విశ్వనాథ.

సర్వదాక్షిణ సదాపోర్ట్ జరిగింది. విశేషణ పట్టాభిషేకం కూడా అయింది. అందరు మిత్రులతో రామచంద్రమూర్తి పుస్తకం మీద అయోధ్యకు తిరిగి వస్తుంటగా, దారిలో అత్రిమహర్షి ఆశ్రమం దగ్గిర పుష్పకం క్రిందికి దిగుతుంది.

రామలక్ష్మణులూ తదితర పరివారం అత్రి మహర్షి పద సన్నిధానంలో కుశల గోష్ఠిలో వున్నారు. అప్పుడు సీతదేవి—

".....దూరమున కోమల మల్లికల్లు కొన్ని ఉద్యాన కుడుంగాధారుడికి తా నవ నూయను కొంచుబోయు యేదో మనకంటి గౌరవ మ్మబురాక్షుల తచ్చణలు లొత్తుచున్....."

అలా ఆ దేవికి పాద సంవాహనం చేస్తూ, తనకు కలిగిన క్లేశాలన్నీ చెప్పి, రావణ వధ సంతరం రాముడు తనను శంకించి పలికిన పలుకులు నోటరాక—

ఏ వాడెనటంచు చెప్పనా—
జుగుప్సా వార్తలడాడెం జుమా...."

అనడంతడవగా అడవిలో వచ్చిన మానసిక పరిణామాన్ని వ్యక్తీకరిస్తూ—

.."గువగువ పోయి రాఘవుని కోవముపం
గమచుండ రాముడన్
మనసున కీతిచెందె బుపి మానిని
యే మనువో అటం చెదన్...."

ఒకే ఒక్క పద్యపాదంలో అనసూయా దేవి ఔన్నత్యాన్ని యింత సటిష్టంగా ముద్రించిన కవి ఆధునికయుగంలో మలోకకులేరేమో!

ఈ ఒక్క పద్యంతో అవాడు—కాదు ఈ నాడుంనా ఈ దేశం శీలవతి అయిన స్త్రీని, యెలా గౌరవించాలో వ్యంగ్యంగా ప్రదర్శించారు శ్రీ విశ్వనాథ.

అంతతో ఆగక, అలా మరమర కోపంతో, మాసి అనసూయ తిరిగి వెళ్ళి పోవడంతో యింకా భయ కంపితురయి వున్న రామణ్ణి చూస్తూ, అత్రి

"....వృద్ధత వృద్ధత రామచంద్ర పొరు
మనుచు క్షత్రియావలి ఎరుంగను స్త్రీలను
నేర్తురే ....."

అని నవ్వుతూనే మరక వేస్తాడు.

ఒకవైపు తన భార్యకు మానభితనం వల్ల వచ్చిన అగ్రహం తప్ప మరేమీ లేదని అనడంలో, వైద్యదంపతులు పడిపోనం ప్రక టిస్తూ, పురుషుడు కల క్షత్రియుడయిన రాముని ఆవాలోచిత కార్యాన్ని మందలిస్తూనే మరో వైపు...

ధురాకక్షణము పిందు గుండియకు
కల్పనో కో వెనుముందు చూచుటల్..."

అనే అర్థాంతర వ్యాసంతో సర్వ ప్రపంచానికే ఒక సూక్తిని అందిస్తాడు.

అలా అయాక అందరూ సెలవు తీసుకుని విమానం ఎక్కుతూండగా, మునీలి అన సూయ

"రెండు పలంబులు సీత చేతిలో నిడి దిగిపోవుచుండ సీత యాపలంబులు రామునీ చేతికిచ్చి....."

ఈ ఒక్క మాటలో మళ్లీ, యింటికి వచ్చిన ఆడపడుచుని వట్టి చేతులతో పంప కూడదనే సంప్రదాయాన్ని నిక్షేపించడంతో పాటు, సీతకు కలగబోయే కవల పిల్లలను కూడా ధ్వనింప జేశారు.

ఇలా ఆ అనసూయాదేవిని, వరమ పతివ్రతగానూ ఉత్తమ గృహిణీ ధర్మ సంస్థాపకురాలుగానూ కల్పన ప్రక్రియలో తీర్చి దిద్దారు శ్రీ విశ్వనాథ.

ఇంతలోనా అనసూయనోట ఒక్కమాట మాట్లాడించక పోవడంచూస్తే, మౌనం ఎటువంటి భూషణమో కూడా రసజ్ఞ హృదయాలు గ్రహించగల నేర్పును కవబరిచిన కల్పనాశక్తి కవిని తెలుగు వారు వాల్మీకిగానే గౌరవించ గలరని ఆకాంక్ష!

రామాయణ రమణి

(5వ పేజీ తరువాయి)

ఇవి శాస్త్రజ్ఞుల విచిత్రమైన అభిప్రాయాలలో కొన్ని. దీని ఫలితంగా ఈ సంవత్సరం చివరి నుండి అమెరికా కాంగ్రెస్ అపోలో యాత్రలను ఆపివేసింది.

రురదృష్టవశాత్తు ఈ చంద్రగ్రహ పరిశోధనపై రష్యా సాధించినది కొద్ది. కె. సవలోవిస్కీ ఫ్లనెటేరియం హోస్టన్‌లో తన ప్రధాని సమర్పిస్తూ అమెరికా, రష్యా పరిశోధనలు ఈ విషయంలో ఒకేవిధమైన ఫలితాలను పొందాయని చెప్పారు. చంద్రునిపై అపోలో చివరి యాత్ర ముగియగానే క్రొత్త పాఠ్యగ్రంథాలు 1974—75లో వెలువడుతాయి. దానిలోని ప్రకరణాల శీర్షికలను, పాట్యాంశాలను కొద్దిగా దిజ్మాత్రంగా సూచించవచ్చు.

కొన్ని శిలాశకలాలు పెద్దవిగా, కొన్ని చిన్నవిగా ఏర్పడి తర్వాత లావాలో మునుచబడ్డాయని కొందరు అభిప్రాయపడ్డారు. దీనికి సంబంధించిన మధ్యకాలాన్ని యింకా ఎవరూ నిర్ణయించలేదు.

చంద్రశిలల వయస్సు 4,700 మిలియన్ సంవత్సరాలని మనం తెలుసుకున్నాము. మన భూమి పీడ గల అతి పురాతన శిలలు 3,500 మిలియన్ సంవత్సరాల నాటివి. ఈ లేడా వల్ల భూమి, చంద్రుడు ఒకే వయస్సుకు సంబంధించిన వారని చెప్పుకోవచ్చు. కాని ప్రాచీన భూతలశిలలు శిథిలమై కరిగి నశించిపోయినవి.

చంద్రుని ఆకర్షణా పరిధి శిలల తయారుకు పూర్వం ఎక్కువగా వుంటూ తన ఆకర్షణను విస్తరించుకునేలాగా తిరుగుతూ భూమి ఆకర్షణా పరిధికి సమీపంలో వుండేది.

హోస్టన్ సమావేశంలో చంద్రునిపై నీరు వున్నదా అనే విషయమై చర్చించినపుడు రైస్ విశ్వవిద్యాలయానికి చెందిన శాస్త్రజ్ఞులు నీటిఆవిరిని తమ పరికరాలు రికార్డు చేసినట్లు వెల్లడించారు.

ఇంగ్లండులోని కేంబ్రిడ్జికి చెందిన డాక్టర్ ఎస్. అగ్రెల్ ఇనుముకు సంబంధించిన అతిసూక్ష్మకణాలు కనుగొన్నట్లు చెప్పారు. ప్రొఫెసర్ జడ్. కొపాల్ భూగర్భ సంచుగడ్డల రూపంలో జలనిధులు భావినివాసుల ఉపయోగానికి వున్నట్లు, వాటిని యింకా కనుగొనవలసి వున్నట్లు చెప్పారు. అన్నిటికన్నా అనుకోని పరిశోధన— అన్ని—మారియా, ఇంబ్రిం, సిరెనిటాటిస్, క్రిసియం, నెక్టారిస్, హుమొరం క్రింద ఘనపదార్థం కనబడుటమే. ఇవి మాస్కన్స్ అని పిలువబడుతున్నాయి. మొదటిసారిగా ఉపగ్రహ యాత్రికులు చంద్రుని చుట్టూ తిరుగుతూ మాస్కన్స్ ఆకర్షణ నుండి తప్పుకొనుటకు నిర్ణీతమైన త్రోవనుండి మరలినప్పుడు కనుగొన బడ్డాయి.

దీని ఉత్పత్తి, పుట్టుకల గురించి ఆసక్తి దాయకమైన శాస్త్ర చర్చ జరిగినప్పటికీ సమాధానం లభించలేదు. చంద్రునిపైన డ్రిల్లింగ్ చేసి క్రొత్త పరిశోధన జరిపే వరకు మనం వేచి వుండాలి.

అపోలో—15 గ్రహాంతర్గములు చంద్రుని యొక్క అనూహ్యమైన గోతులను దర్శించినప్పటికీ నీటి ఉత్పత్తిని గురించి సహేతుకమైన సమాధానం మనకు అభించటం లేదు. చంద్రునికి సంబంధించిన అనేక చిక్కు ప్రశ్నలు ఎదురవుతున్నందు వల్ల సెలినోగ్రఫీ ఉత్సాహభరితమైన శాస్త్రంగా మరొక దశాబ్దం పాటు నిలుస్తుంది

ఇంకా ముందుకు చూడటం కష్టమే. మరొక మానవుడు 2001 సంవత్సరం నాటికి లేదా 20001 నాటికి చంద్రునిపై పాదం మోపటం జరగక పోవచ్చు. అణుశక్తి దుష్పలితాలు ఈ గ్రహాన్ని ఆవరించవచ్చు.

అద్భుతవశాత్తు రష్యా, అమెరికా వారు చంద్రునిపై విడిచిపెట్టిన శాస్త్రీయ పరికరాలు, వాహనాలు, ప్రసారం చేసే రేడియో ధార్మిక కిరణాలు భావిపరిశోధకుల వైజ్ఞానిక అవసరాలకు అత్యంత సహాయకారులు కాగలవు.

తిమింగలాల సంభాషణ

పసిఫిక్ సముద్ర శాస్త్ర, మత్స్య సంవర్ధన పరిశోధక సంస్థ వారు అతి సున్నితమైన పరికరాల నుపయోగించి జరిపిన పరిశోధనలో తిమింగలాలు వివిధ రకాల శబ్దాలను చేస్తూ వుంటాయని తెలియజేస్తున్నాయి. ఈ తిమింగలాలు ఒక దానితో మరొకటి సంభాషించడానికి సెకనుకు 50 వరకు వెలువడే టిక్కు టిక్కు శబ్దాలను ఉపయోగిస్తాయి. ఇంకో తమాషా కూడ ఏమిటంటే ఒక తిమింగలం చేసే టిక్కు టిక్కు శబ్దానికి మరో తిమింగలం చేసే శబ్దానికి తేడా వుంటుంది.

సముద్రంలో దారి తెలుసుకోడానికి తిమింగలాలు విభిన్న శబ్దాలను ఉపయోగించుకుంటూ వుండవచ్చు. ఆహారం ఎక్కడ వుందో, తీరం ఎంత దూరంలో వుందో, సముద్రపు లోతు ఎంతో మొదలైన సమాచారాన్ని అని ఒక దానికొకటి తెల్పుకుంటూ వుంటాయి.

'దీర్ఘాయువు-రహస్యం'

(5వ పేజీ తరువాయి)

సత్యదూరంకానిది, పైగా పెదడు చురుకుగా పని చేస్తుంది కూడా. ఈ రోజుల్లో కోడి గ్రుడ్లు కూడా శాఖాహారంగా పరిగణింపబడుతోంది. కాని, చక్కెర, పాలు, మిశ్రమం చేసేకాలంలో మంచిదికాదు. 'కొలెస్టరాల్'కి పాలు, నెన్న, గ్రుడ్లు చాలా బరువయిన ఆహారములు. కాబట్టి బైబిల్ ప్రకారం మనం దీర్ఘాయువుకొరకు ఏదో ఎక్కడో వెతకనవసరం లేదు. ఇది ఆహారంద్వారా మనకు ఎప్పటికప్పుడు అందుబాటులోనే యున్నదని, మన చేతులలోనే యున్నదని మనం తెలుసుకోవాలి. అంతే!.

అతిగట్టి పీచ